క్లుప్తంగా

విద్యార్థులకు యూనిఫామ్‌ల పంపిణీ



కృష్ణా: మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో శుక్రవారం హెచ్‌ఎం నిజాముద్దీన్ విద్యార్థులకు నోట్‌బుక్స్‌తోపాటు యూనిఫామ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు వారికి అవసరమయ్యే అన్నిసౌకర్యాలను కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మహాదేవ్, పాఠశాల చైర్మన్ రాజు, ఉపాధ్యాయులు నాగరాజ్, గుర్జాల్ నాగరాజ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు పీఏసీఎస్ పాలకవర్గ సమావేశం

నర్వ: మండలంలోని పీఏసీఎస్ పాలకవర్గ సమావేశాన్ని శనివారం నిర్వహిస్తున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉదయం 10గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశంలో గత ఆదాయ, వ్యయాలపై సమీక్ష, ఇతర అంశాలపై సమీక్ష ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్న రైతులు కార్యక్రమానికి రావాలని చైర్మన్ కోరారు.

ఉమ్రా యాత్రికులకు సన్మానం

నారాయణపేట: జిల్లా కేంద్రం నుంచి పవిత్ర ఉమ్రాయాత్రకు వెళ్తున్న ఎండీ హసనుద్దీన్, ఎండీ తఖీ ఖురేషి, మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ హుసెన్ ఖురేషిలను శుక్రవారం కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పవిత్ర మక్కా యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ కో –ఆప్షన్ సభ్యుడు ఎండీ గౌస్, సుధాకర్, కోట్ల రవీందర్‌రెడ్డి, ఎండీ సలీం, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు మహిమూద్ ఖురేషి, యూసుఫ్ తాజ్ , రహమాన్‌చాంద్ పాల్గొన్నారు.

విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపర్చాలి

మాగనూర్: ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల నైపుణ్యాన్ని మెరుగుపర్చాలని మానటరింగ్ డీఆర్‌పీ రాఘవేంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని అడవిసత్యారం, పూంజనూర్, పర్మన్‌దొడ్డి ప్రాథమిక పాఠశాలలను తనిఖీ చేశారు. అభ్యాసమిత్ర కార్యక్రమాన్ని ఉపాధ్యాయులందరూ ప్రణాళిక బద్ధంగా బోధిస్తూ విద్యార్థులకు ఇచ్చిన అభ్యాసమిత్ర వర్క్ బుక్‌లను సమయానుసారం పూర్తిచేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధ్యాయులు వర్క్ బుక్‌ను విద్యార్థి స్వతహాగా పూర్తిచేసేలా సీ గ్రేడ్ విద్యార్థులపై ఉపాధ్యాయులు శ్రద్ధవహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, శ్రీనివాసులు, పర్వతి, సీఆర్పీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన

నారాయణపేట రూరల్: పట్టణంలోని కిడ్స్‌హోం చిన్నారులకు శుక్రవారం అగ్నిప్రమాదాల నివారణపై ఆఫీసర్ వెంకటయ్య అవగాహన కల్పించారు. ప్రమాదాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రమాదం జరిగిన సమయంలో చేపట్టాల్సిన చర్యలను తెలియజేశారు. ప్రిన్సిపాల్ వరలక్ష్మి, టీచర్లు, అగ్నిమాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

మాగనూర్: మండల కేంద్రంలోని ఒమర్‌రైస్ మిల్ సమీపంలో రెండువాహనాలు ఢీకొని ఇద్దరికి గాయాలైన సంఘటన చోటుచేసుకుంది. స్థానిక ఏఎస్‌ఐ మన్నన్ తెలిపిన వివరాలిలా.. హైదరాబాద్‌కు చెందిన నజారిహూల్ హుస్సెన్ స్నేహితులతో కలిసి రాయచూర్‌లోని ఓ ఫంక్షన్‌కు హాజరైయ్యారు. శుక్రవారం తెల్లవారుజామున తిరుగూ ప్రయాణంలో మాగనూర్‌కు చేరుకోగా మహబూనగర్ నుంచి ఓ దినపత్రికకు చెందిన బులెరో వాహనం రాయచూర్‌కు వెళ్తుండగా రాంగ్‌రూట్‌లో వచ్చి ఇన్నోవా వాహనాన్ని ఢీకొట్టినట్లు తెలిపారు. ప్రమాదంలో ఇన్నోవా కార్‌లో ప్రయాణిస్తున్న నజారిహూల్ హుస్సెన్, మహ్మద్ ముస్తాఫాలకు తలకు తీవ్రంగా గాయాలు కాగా మరో వ్యక్తికి స్వల్పగాయాలైనట్లు తెలిపారు. వీరిని ప్రథమచికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా మెరుగైన చికిత్సకోసం రాయచూర్‌లోని రిమ్స్ ఆస్పత్రికి తరలించారు.

బీసీ జనగణన చేపట్టాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: దేశ వ్యాప్తంగా వెంటనే బీసీ జనగణన చేపట్టాలని నాయకులు అన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం పాలమూరు యూనివర్సిటీ గేటు ఎదుట ఒకరోజు దీక్ష చేపట్టనున్నట్లు శుక్రవారం వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కేంద్రం జనగణన చేపడితే బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలియజేయాలన్నారు. నాయకులు అధ్యాపకులు పాల్గొన్నారు.

తల్లిపాలతోనే ఆరోగ్యం



తల్లిపాలగురించి అవగాహన కల్పిస్తున్న అంగన్‌వాడీటీచర్లు



మరికల్‌లో తల్లిపాలగురించి అవగాహన కల్పిస్తున్న సీడీపీఓ

మాగనూర్: తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి మంచిదని అంగన్‌వాడీ టీచర్ శివకూమారి అన్నారు. శుక్రవారం గ్రామంలో తల్లిపాలవారోత్సవాలను పురస్కరించుకొని ఐసీడీఎస్, మక్తల్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామస్తులకు తల్లిపాలగురించి అవగహన కల్పించి మాట్లాడారు.. తల్లిపాలు పిల్లలకు ఆరోగ్యకరమని తప్పకుండా ముర్రుపాలు పట్టించాలని తెలిపారు. బిడ్డపుట్టిన గంటనుంచి పాలు ఇవ్వడం మొదలు పెట్టాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, ఆశకార్యకర్తలు, కిషోరబాలికలు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: తల్లిపాలతో పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని సీడీపీఓ సరోజిని అన్నారు. అశోక్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రాంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పుట్టిన ప్రతిబిడ్డకు తల్లిపాలు ఎంతో శ్రేష్టకాహారమన్నారు. ప్రతి అంగన్‌వాడీ కార్యకర్త తల్లిపాలతో కలిగే ప్రయోజనాలను గర్భిణి, బాలింతలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గోపాల్, శ్రీనివాస్, మతిన్, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

దామరగిద్ద: తల్లిపాలు బిడ్డ ఆరోగ్యాన్ని ఎంతో అవసరమని సర్పంచ్ విశాలాక్షి, అంగన్‌వాడీ టీచర్ రాదమ్మ, శకుంతల అన్నారు. శుక్రవారం తల్లిపాల వారోత్సావాల్లో భాగంగా మండలంలోని ఉడ్మల్‌గిద్దలోని గర్భిణి, బాలింతలకు అవగాహనకల్పించి, తల్లిపాల అవస్యకతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ ఆయాలు, గర్భిణి, బాలింతులు తదితరులు పాల్గొన్నారు.

ధన్వాడ: మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్–3లో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. గర్భిణి, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు రాణి, శారాద పాల్గొన్నారు.

జోగినీలకు నిత్యావసర సరుకుల పంపిణీ



నిత్యావసర సరుకులను అందజేస్తున్న మార్కెట్ చైర్‌పర్సన్

నారాయణపేట: స్థానిక శీలాగార్డెన్‌లో శుక్రవారం ఆపరేషన్ మెర్సీ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో మార్కెట్ చైర్‌పర్సన్ జ్యోతి చేతుల మీదుగా 200మంది జోగినిలకు నిత్యావసర సరుకుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సమాజంలో జోగిని వ్యవస్థను కూకటి వేళ్లతో నిర్మూలించాలని, ఇంకా ఎక్కడైనా ఈ ఆచారం కొనసాగిస్తుంటే అడ్డుకొని వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రతి ఒక్కరూ చదువుకోవాలని, మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో ఇండియా ఫౌండేషన్ ప్రాజెక్టు మేనేజర్ ఎంజిల డెవిస్, డిస్ట్రిక్ కో –ఆర్డినేటర్ హాజమ్మ, శాంసంగ్, కె.నారాయణ, ఆశమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ దుకాణాల ఆక్రమణపై విచారణ



ఆక్రమణపై విచారణ చేస్తున్న డీఎల్‌పీఓ

మరికల్: అధికార పార్టీకి చెందిన కొందరు నాయకులు పంచాయతీ దుకాణాలను గత 30 ఏళ్ల నుంచి టెండర్లు వేయకుండా వారి ఆధీనంలో పెట్టుకున్న విషయాన్ని యువక మండలి, కాంగ్రెస్, బీజేపీ నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ విషయంపై విచారణ చేపట్టాలని కలెక్టర్, డీఎల్‌పీఓ సుధాకార్‌రెడ్డికి ఆదేశాలు జారీచేయడంతో శుక్రవారం గ్రామ పంచాయతీలో దుకాణాల అక్రమణాలపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఫిర్యాదుదారులు యువక మండలి అధ్యక్షుడు రవికిరణ్, కాంగ్రెస్ నాయకులు హరీష్, బీజేపీ నాయకులు వేణు మాట్లాడుతూ.. గతంలో అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు పంచాయతీకి చెందిన స్థలంలో దుకాణాలను నిర్మించుకొని అద్దెలకు ఇచ్చుకున్నారని, విచారణకు వచ్చిన అధికారి దృష్టికి తీసుకెళ్లారు. పంచాయతీ దుకాణాలను అక్రమించిన ప్రస్తుత ప్రజాప్రతినిధులు దగ్గర ఉన్న ఆధారాలను డీఎల్‌పీఓ పరిశీలించారు. ఇవి సరైనా ఆధారాలు కావని తెల్పారు. గ్రామ కంఠంలో ఉన్న46 పంచాయతీ దుకాణాల యాజమాన్యులకు నోటీసులు జారీచేసి ఆ స్థలం వారికి ఎలా సంక్రమించిందనే కోణంలో విచారణ చేపట్టి మూడురోజుల్లో కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామన్నారు.

ఏఎన్‌ఎంల ముందస్తు అరెస్టు



ఏఎన్‌ఎంలను స్టేషన్‌కు తరలించిన పోలీసులు

కృష్ణా: ఏఎన్‌ఎంలు తమ డిమాండ్‌లు ప్రభుత్వం నెరవేర్చాలని కోరుతూ శుక్రవారం అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఏఎన్‌ఎంలను స్థానిక పోలీసులు ముందస్తు అరెస్టుచేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం వారిని సొంతపూచికత్తుపై విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏఎన్‌ఎం రామేశ్వరి, వరలక్ష్మీ మాట్లాడుతూ.. ప్రభుత్వ తమ పోరాటాన్ని అణిచి వేసేందుకు ముందస్తుగా అరెస్ట్‌చేసిందని ఆరోపించారు.

మరికల్: సమస్యల సాధనకోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో చేపట్టిన చలో అసెంబ్లీ ముట్టడికి తరలి వెళ్తున్న రెండో ఏఎన్‌ఎంలను శుక్రవారం అరెస్ట్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కరోనా సమయంలో ఎంతోకష్టపడి పనిచేస్తే అరెస్టులు చేయడం న్యాయం కాదని వారు పోలీస్‌స్టేషన్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు.

నారాయణపేట రూరల్: సమస్యల సాధనకు చలో హైదరాబాద్‌కు వెళ్తున్న ఏఎన్‌ఎంలను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని సీఐటీయూ నాయకులు వెంకట్రామారెడ్డి అన్నారు. ఈ కార్యక్రజుమంలో బలరాం, ఇందిర, తిరుపతమ్మ, శోభ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యానిదే అంతిమ గెలుపు



కార్యకర్తలకు మిఠాయిలను తినిపిస్తున్న కుంభం శివకుమార్‌రెడ్డి

నారాయణపేట: రాహుల్ గాంధీపై పెట్టిన పరువు నష్టం దావా కేసులో నేడు సుప్రీం కోర్టులో తీర్పుపై మధ్యంతర ఉత్తర్వులు జారీచేస్తూ తీర్పు విధించడంపై ప్రజాస్వామ్యం గెలిచిందని మాజీ డీసీసీ అధ్యక్షుడు కుంభం శివకుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కార్యకర్తలు, నాయకులతో కలసి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సుప్రీంకోర్టు తీర్పును గౌరవిస్తూ వెంటనే పునరుద్ధరించాలని, పార్లమెంట్ శీతకాల సమావేశాల్లో పాల్గొనేటట్లు చర్చలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో రావడం కోసం కార్యకర్తలు సమిష్టిగా కృషిచేయాలని పిలుపునిచ్చారు. నాయకులు మహ్మద్‌గౌస్, కోట్ల రవీందర్‌రెడ్డి, సలీం, మహిమూద్ ఖురేషి, యూసుఫ్‌తాజ్, రహమాన్‌చాద్, బండి ఆనంద్, రాజేందర్‌గౌడ్, రాజీరెడ్డి పాల్గొన్నారు.

మక్తల్: సుప్రీం కోర్టు తీర్పుల్లో రహూల్‌గాంధీకి ఊరట లభించడంపై అంబేద్కర్ చౌరస్తాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. బి.నర్సింహులు, రవికుమార్, గణేష్, మల్లేష్, కట్ట వెంకటేష్, అంజప్ప, నరేందర్, వెంకటేష్, కల్లూరి గోవర్దన్, ఓబులేష్, కథలప్ప తదితరులు పాల్గొన్నారు.

మద్దూరు: రాహుల్‌గాంధీకి పరువు నష్టంలో కేసూలో సుప్రీంకోర్టులో ఉరట లభించడంతో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం మండల కేంద్రంలోని పాతబస్టాండ్ చౌరస్తాలో బాణసంచా పేల్చి సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో సంజీవ్, రమేష్‌రెడ్డి, చెన్నప్ప, రహీం, బాబుస్వామి, చందు, భీములు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటించాలి

జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి



విద్యార్థులతో మాట్లాడుతున్న కృష్ణమాచారి

నారాయణపేట రూరల్: విద్యార్థులు తప్పకుండా ఆరోగ్య నియమాలను పాటించాలని, కంటికలక వ్యాప్తినుంచి దూరంగా ఉండాలని బీసీ వెల్ఫేర్ అధికారి కృష్ణమాచారి అన్నారు. శుక్రవారం స్థానిక బీసీ బాలుర, బాలికల హాస్టల్‌లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఆరోగ్య విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కంటికలకవ్యాప్తి నివారణకు తగిన సూచనలు చేశారు. కార్యక్రమంలో వార్డెన్లు మసూద్, మంజుళ, సిబ్బంది పాల్గొన్నారు.

క్రీడాకారులకు అవగాహన



నారాయణపేట రూరల్: మినీస్టేడియం గ్రౌండ్‌లో క్రీడాకారులకు ఏఎస్‌ఐ ఆంజనేయులు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మత్తుపదార్థలు తీసుకోవడంతో కలిగే అనర్థాలను వివరించారు. అదేవిధంగా సైబర్‌నేరాల వలలో పడే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలన్నారు. వాహన డ్రైవింగ్ సమయంలో హెల్మెట్, సీట్‌బెల్టు ధరించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.వెయ్యి జరిమానాతో పాటు జైలుశిక్ష ఉంటుందన్నారు. నిత్యం యోగా, మెడిటేషన్, వ్యాయామం చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసులు కతలప్ప, వెంకట్రాములు, శ్రీనివాసులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన



నారాయణపేట రూరల్: స్థానిక కేజీబీవీలో సైబర్ నేరాలపై విద్యార్థులకు షీ–టీం జిల్లా ఇంచార్జి ఇందిర శుక్రవారం అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలు, బాలికలతో ఎవరైనా ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమపేరుతో వేధింపులకు పాల్పడితే వెంటనే డయల్ 100, హెల్ప్‌లైన్ 8712670398కు కాల్‌చేసి ఫిర్యాదు చేయాలన్నారు. సైబర్‌నేరాలను అరికట్టడానికి సెల్‌ఫోన్ వినియోగం తగ్గించాలని, అమ్మాయిలకు గుడ్, బ్యాడ్‌టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కేసుల్లో ఇరుక్కుంటే భవిష్యత్‌లో ఉద్యోగఅవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు. ఆయా కార్యక్రమాల్లో ప్రిన్సిపాల్, టీచర్లు, షీటీం సభ్యులు బాలరాజు, సమినబేగం, లయక్ పాల్గొన్నారు.

నీళ్లలో దిగి విద్యార్థుల నిరసన

మరికల్: పాఠశాల పక్కన నిలిచిన డ్రెయినేజీ నీటిని తొలగించాలని శుక్రవారం విద్యార్థులు, గ్రామస్తులు నీటిలో దిగినిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాజీవార్డు సభ్యులు జమీల్ సాబ్ మాట్లాడుతూ.. గతపదేళ్ల నుంచి తమ కాలనీల్లో డ్రెయినేజీ వ్యవస్థ లేకపోవడంతో నీరునిలిచి డెంగ్యూ వ్యాధి వ్యాపిస్తుందని, దోమల కారణంగా విషజ్వరాల బారిన పడుతున్నారని గుర్తుచేశారు. అనంతరం డీఎల్‌పీఓ సుధాకార్‌రెడ్డికి ఫిర్యాదు చేయడంతో సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు.

నోట్‌పుస్తకాల అందజేత

మాగనూర్: స్థానిక జెడ్పీఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలను సర్పంచ్ రాజు, ఎంపీపీ శ్యామలమ్మచేతుల మీదుగా శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు ప్రభుత్వం ఉచిత పాఠ్యపుస్తకాలు, రెండుజతల దుస్తులు, మధ్యాహ్నభోజనంతోపాటు వివిధ రకాలైన ఉచిత వసతులు కల్పిస్తుందని గు ర్తుచేశారు. ఎంపీపీ శ్యామలమ్మ, ఇంచార్జి హెచ్‌ఎం ప్రేమ్‌నాథ్, ఉపాధ్యాయులు రామ్మోహన్, రాఘ వేంద్రచారి,జమన్న, సంధ్య, విశాలక్షి పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ధన్వాడ: రైతులకు రూణమాఫీ ప్రకటించడంపై బీఆర్‌ఎస్ కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తూ శుక్రవారం మండలంలోని మంత్రోనిపల్లిలో కేసీఆర్, ఎస్.రాజేందర్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం నిర్వహించారు. వెంకటస్వామి, ఆంజనేయులు, నారాయణ, తిమ్మయ్య, అనంతమ్మ, రమేష్, హన్మంతు పాల్గొన్నారు.

ముగ్గురు ఉపాధ్యాయుల సస్పెన్షన్

నారాయణపేట రూరల్: విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు ఉపాధ్యాయులను సస్పెండ్ చేస్తూ శుక్రవారం డీఈఓ కార్యాలయం ఉత్తర్వులు ఇచ్చింది. వివరాల్లోకి వెళ్తే.. ఊట్కూర్ మండలం చిన్నపొర్ల జడ్పీ స్కూల్‌లో 12 పోస్టులకు ఎనిమిది మంది టీచర్లు విధులు నిర్వహిస్తున్నారు. ముగ్గురు స్కూల్ అసిస్టెంట్లు, ఒక జీహెచ్‌ఎం పోస్టు ఖాళీ ఉంది. అయితే గ్రామానికి చెందిన ఇద్దరు ప్రజాప్రతినిధుల మధ్య పోరు ఉపాధ్యాయులకు తంటాలు తెచ్చిపెట్టాయి. ఈ క్రమంలో ఓ వర్గానికి చెందిన వ్యక్తులు పాఠశాల ఉపాధ్యాయులపై గురువారం కలెక్టర్‌కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. దీంతో ఏఎంఓ విద్యాసాగర్‌ను విజిట్ చేయాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఆ సమయంలో పాఠశాలలో ముగ్గురు టీచర్లు మాత్రమే డ్యూటీలో ఉండగా.. హెచ్‌ఎం సత్యనారాయణ రిజిస్టర్‌లో నమోదు చేసి ఉదయం వేళ విజిటింగ్‌కు, మధ్యాహ్నం లీవ్ పెట్టి ఇంటికి వెళ్లారు. మిగతా నలుగురు రోజు మొత్తం సెలవు పెట్టగా.. వీరిలో విజయ్‌కుమార్ డయాలసిస్ కోసం వెళ్లడంతో ఆయనను పక్కన పెట్టి జగన్నాథ్‌రావు, రాయల్‌హన్నాలతోపాటు హెచ్‌ఎం సత్యనారాయణ అనుమతిలేని సెలవు తీసుకున్నారనే ఎంక్వైరీ రిపోర్టు ఆధారంగా సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఈ మేరకు శుక్రవారం సాయంత్రం డీఈఓ కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి సంతకంతో ఆర్డర్లు అందజేశారు. అయితే హాజరు రిజిస్టర్‌లో సీఎల్ వేసుకున్నా తమను సస్పెండ్ చేయడం బాధాకరమని ఉపాధ్యాయులు, తప్పు చేయని టీచర్లపై చర్యలు తీసుకోవడం సరికాదని ఉపాధ్యాయ సంఘ నాయకులు పేర్కొన్నారు.

నాటిన ప్రతిమొక్కనూ రక్షించాలి



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

మాగనూర్: నాటిన ప్రతిమొక్కనూ రక్షించాలని ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పోలీస్టేషన్ సమీపంలో ఎస్‌హెచ్–167రోడ్డుకు ఇరువైపుల పంచాయతీ ఆధ్వర్యంలో నాటినమొక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో నాటిన మొక్కలకు ట్రీగార్డులు ఏర్పాటుచేయాలని, కాలుష్య రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి ప్రజలు సహకరించాలని కోరారు. అనంతరం మొక్కలు నాటే పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో టీఏ పవన్‌కూమార్, ఫీల్డ్‌అసిస్టెంట్ మారెప్ప తదితరులు పాల్గొన్నారు.

ధ్యానంతో మానసిక ప్రశాంతత



విద్యార్థులకు ధ్యానం చేయిస్తున్న రాంచందర్‌గౌడ్

మాగనూర్: ధ్యానం చేయడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ధ్యాన పిరిమిడ్, మాతా మాణికేశ్వరి ట్రస్టు సభ్యుడు రాంచందర్‌గౌడ్ అన్నారు. శక్రవారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నతపాఠశాల విద్యార్థులతో ధాన్యం చేయించారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ.. ధ్యానం చేయడంతో మనిషిలో ఏకాగ్రత వస్తుందని, మంచితనం, భక్తిభావంపెరిగి చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారన్నారు. క్రమం తప్పకుండా ధ్యానం చేయాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కార్మిక గర్జనకు తరలిన కార్మికులు



ఎలిగండ్ల నుంచి తరలివెళ్తున్న కార్మికులు

మరికల్: హైదరాబాద్‌లో నిర్వహించిన కార్మికగర్జనకు శుక్రవారం ఎలిగండ్లనుంచి కార్మిక సంఘం నాయకులు తరలివెళ్లారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో వివిధరంగాల్లో పనిచేస్తున్న తమ సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు చిన్నబాలు, నర్సింహులు, శ్రీనివాసులుగౌడ్, శేఖర్, ఆచారి, చెన్నప్ప, హన్మంతు, శ్రీను పాల్గొన్నారు.

ఊట్కూరు: హైదరాబాద్‌లో శుక్రవారం చేపట్టిన కార్మిక గర్జనకు మండలం నుంచి శుక్రవారం ప్రత్యేక వాహనాల్లో కార్మికులు తరలివెల్లారు. అమీన్‌పూర్, ఊట్కూరు, పగిడిమారి, బిజ్వార్, కొల్లూరు తదితర గ్రామాల నుంచి వివిధరంగాల కార్మికులు తదితరులు తరలివెల్లారు. తరలివెల్లిన వారిలో నాయకులు సలీం, కృష్ణ, కనకరాయుడు, నాగేష్, భీంరావు, వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న కార్మికగర్జనకు శుక్రవారం మండలంలోని కార్మికులు ప్రత్యేక వాహనాల్లో వెళ్లారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ.. ప్రభుత్వం తమ డిమాండ్‌లు నెరవేర్చకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో తాయప్ప, నరేష్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట రూరల్: కార్మికుల సమస్యలపై హైదరాబాద్‌లో జరుగుతున్న గర్జనకు పెద్దఎత్తున కార్మికులు తరలివెళ్లారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఐఎఫ్‌టీయూ నాయకులు నర్సింహులు జెండా ఊపి వారిని సాగ నంపారు. కార్యక్రమంలో వెంకటయ్య, నారాయణ, సాయిలు, అశోక్, భీమప్ప, నాగేష్, హన్మంతు, భగవంతు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గాలికుంటు నివారణ టీకా



కొత్తపల్లిలో పశువులకు టీకాలు వేస్తున్న తిమ్మప్ప

మాగనూర్: పశువులు రోగాల బారిన పడకుండా ఉండేందుకు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు టీకాలు మండలంలో కొత్తపల్లిలో శుక్రవారం కొనసాగుతుంది. ఈ సందర్భంగా వెటర్నరీ అసిస్టెంట్ వినయ్ మాట్లాడుతూ.. పశువుల కాపరులు ముందు జాగ్రత్తచర్యగా పశువులకు టీకాలు వేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తిమ్మప్ప, ఎంపీటీసీ లక్ష్మమ్మ, యశోద, నాగప్ప, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

నర్వ: మండలంలోని ఆయాగ్రామాల్లో చేపట్టిన గాలికుంటు నివారణ టీకాలను సద్వినియోగం చేసుకోవాలని పశువైద్యాధికారి డా. అశోక్ తెలిపారు. శనివారం మండలంలోని జక్కన్నపల్లి, కల్వాల్, ఉందేకోడ్ గ్రామాల్లో టీకాలను అందిస్తామన్నారు.

బీటీరోడ్డు సౌకర్యం కల్పించాలి



చెక్‌పోస్టువద్ద ధర్నా చేస్తున్న నాయకులు

ఊట్కూరు: మండలంలోని వల్లంపల్లికి బీటీరోడ్డు సౌకర్యం కల్పించాలని కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రానికి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామానికి సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అధికారులు స్పందించి బీటీరోడ్డు ఏర్పాటుచేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు శంకర్, అజీం, బలరాం, అశోక్, జయప్ప, రాములు, గజలప్ప పాల్గొన్నారు.

నిరుద్యోగ భృతి బిల్లు ప్రవేశపెట్టాలి



విలేకరులతో మాట్లాడుతున్న మహేష్‌గౌడ్

ఊట్కూరు: అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ భృతి బిల్లును ప్రవేశపెట్టాలని జేఏసీ కన్వీనర్ బిజ్వార్ మహేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని విలేకరులతో మాట్లాడుతూ.. ఎన్నికల ముందు బీఆర్‌ఎస్ అధికారంలోకి వస్తే నిరుద్యోగ భృతి 3016 అందిస్తామని తెలిపారని ఆరోపించారు. ఎన్నికల్లో నిరుద్యోగులకు ఇచ్చిన హామీని అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ భృతిని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు లక్ష్మణ్, రాజు, చిన్ననర్సింహ, నాగరాజు పాల్గొన్నారు.

నాయీబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న పాల్వాయి శ్రీనివాస్

నారాయణపేట రూరల్: నాయీ బ్రాహ్మణుల సమస్యలను పరిష్కరించాలని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. శుక్రవారం స్థానిక సత్యనారాయణస్వామి ఆలయంలో ఏర్పాటుచేసిన మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రజకులకు ఇచ్చిన జీఓను నాయీ బ్రాహ్మణులకు వర్తింపచేయాలన్నారు. బడ్జెట్‌లో కేటాయించిన రూ.500కోట్లు వెంటనే విడుదల చేయాలని, దరఖాస్తు చేసుకున్న ప్రతి నాయీ బ్రాహ్మణుడికి రూ.లక్ష స్కీం వర్తింపచేయాలని, హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. గ్రామీ ణ ప్రాంతాలకు ఉచితకరెంట్ పథకం విస్తరించాలన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు అశోక్‌కుమార్, రామకృష్ణ, మోహన్, రాములు, దశరథ్, శేఖర్, నర్సింహులు, రాము, నాగరాజు, గోపాల్, రవి తదితరులు పాల్గొన్నారు.